జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 20-4-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 650 పేజీలు: 4 వెల : రూ.7

# తనిఖీలు ప్రహసనం..

## ప్రయాణీకుల..

# ప్రాణాలు తృణప్రాయం!



* నక్కపల్లి వద్ద 'శ్యామొలి' వోల్వో బోల్తా
* 38 మందికి తప్పిన గండం!
* ముసుగులో మృత్యు వ్యాపారం..
* అధికారుల ఆశీస్సులతోనే శ్యామొలి అరాచకం!
* అనుమతి 40.. అక్రమం 18
* అధికారుల కళ్లు గప్పి కాదు.. కళ్లముందే శ్యామొలి దందా!
* నాగాలాండ్ ముసుగులో నిలువు దోపిడీ..
* నిమ్మకు నీరెత్తిన నిఘా నేత్రం!
* ఇతర రాష్ట్రాల్లో నో ఎంట్రీ.. మన దగ్గర ఫ్రీ ఎంట్రీ
* పొరుగు రాష్ట్రాలు వెలివేసిన వాహనాలకే ఇక్కడ పట్టం!
* చెక్ పోస్టుల వద్ద మామూళ్ల పర్వం
* తనిఖీలు గాలికొదిలేసి ప్రైవేట్ ఆపరేటర్లకు అధికారుల వత్తాసు!
* అర్ధరాత్రి వేళ మృత్యు వేగం
* గంటకు 120 కిలోమీటర్ల పై చిలుకు వేగంతో ప్రయాణీకుల ప్రాణాలతో జూదం!
* బస్సు బాడీల్లో అక్రమ నిర్మాణాలు
* లగ్జరీ ముసుగులో నిలువు దోపిడీ..
* ప్రమాదం జరిగితే బయటపడే దారేది?

**అమరావతి/విజయవాడ, ఏప్రిల్ 19 (వార్త):** తెలుగు రాష్ట్రాల్లో వరుసపెట్టి ప్రైవేటు బస్సులు దహనమవుతున్న ఘటనలు, పదుల సంఖ్యలో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ప్రైవేటు ఆపరేటర్ల కాసుల కక్కుర్తి తగ్గడం లేదు. లగ్జరీ సర్వీసుల పేరుతో అధిక వసూళ్లు చేస్తున్న శ్యామొలి పరివాహన్ వంటి సంస్థలు, ప్రయాణీకుల భద్రతను గాలికొదిలేసి మృత్యు శకటాలను రోడ్లపై పరుగులు తీయిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు జరిగిన ఘోర ప్రమాదాల్లో పదుల సంఖ్యలో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయినా, ప్రైవేటు బస్సుల మాఫియా తీరులో మాత్రం మార్పు రావడం లేదు.

### తనిఖీలు క్లీన్ చిట్.. మరుసటి రోజే బోల్తా!

అధికారుల నిర్లక్ష్యం ఎంతలా ఉందంటే.. గత శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పరిధిలో రవాణా శాఖ అధికారులు ఈ బస్సులను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నాగాలాండ్ రిజిస్ట్రేషన్ తో ఉన్న ఈ బస్సులలో ఎలాంటి లోపం లేదని అధికారులు తేల్చి పడేశారు. కానీ, ఆశ్చర్యకరంగా తనిఖీలు జరిగిన కొద్ది గంటల్లోనే నక్కపల్లి వద్ద శ్యామొలి వోల్వో బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. 40 సీట్ల సామర్థ్యం ఉన్న బస్సులో 58 సీట్లు అక్రమంగా ఉన్నాయని స్పష్టంగా కనిపిస్తున్నా, అధికారులు ఎందుకు ప్రేమ కురిపించారో అర్థం కావడం లేదు. అధికారులు




అప్పుడే గనుక ఆ మృత్యు శకటాలను అడ్డుకొని ఉంటే, ఈరోజు నక్కపల్లి వద్ద రక్తపాతం జరిగి ఉండేది కాదని ప్రయాణీకులు మండిపడుతున్నారు.

### సాంకేతిక ఆధారాలు బట్టబయలు:

సిఐఆర్టి (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్) జారీ చేసిన ఆర్ ఏ ఆర్ ఎన్ 0292 సర్టిఫికేట్ ప్రకారం, వోల్వో 9600మా మోడల్ బస్సులో కేవలం 40 బెర్తులు ం 1 డ్రైవర్ ం 1 కో-డ్రైవర్ కు మాత్రమే అనుమతి ఉంది. కానీ, ఈ సంస్థ అధిక లాభాల కోసం ప్రైవేటు బాడీ బిల్డర్ల ద్వారా 58 సీట్లను ఏర్పాటు చేసింది. 18 అదనపు సీట్ల భారం, డ్రైవర్ల నిద్రమత్తు వెరసి ప్రయాణీకుల ప్రాణాలను గాలిలో దీపాలుగా మారుస్తున్నాయి.

### సెలవుల మాటున అక్రమ విహారం:

అంబేద్కర్ జయంతి సెలవుల వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉండటాన్ని అదునుగా తీసుకుని, ఈ అక్రమ బస్సులు యథేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాయి. ఓడి20డి2548, ఓడి 20ఎఫ్2589, ఓడి18ఎన్5897, టిఎన్11ఈ4789 వంటి నంబర్లు గల బస్సులు తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని ఉత్తరాంధ్ర నైట్ సర్వీస్ బస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ తనిఖీలను గాలికొదిలేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### రవాణా శాఖాధికారులారా.. నిద్ర లేచేది ఎప్పుడు?

ప్రమాదం జరిగినప్పుడు సంతాపం ప్రకటించడం కాదు.. ప్రమాదం జరగకముందే అడ్డుకోవడమే రవాణా శాఖ బాధ్యత. ఇతర రాష్ట్రాలు నిషేధించిన ఈ వాహనాలకు మన దగ్గర రెడ్ కార్పెట్ పరుస్తున్న అధికారుల బాధ్యతారాహిత్యంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. రేపు కార్యాలయాలు తెరిచిన వెంటనే ఈ శ్యామొలి దందాపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టకపోతే, రేపు జరగబోయే అనర్థాలకు రవాణా శాఖాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.







అధికారుల నిర్లక్ష్యానికి నక్కపల్లి వద్ద జరిగిన తాజా ప్రమాదమే సజీవ సాక్ష్యం. నిబంధనల ప్రకారం 40 సీట్లు ఉండాల్సిన బస్సులో 58 సీట్లు అక్రమంగా ఉన్నా, శుక్రవారం నాటి తనిఖీల్లో అధికారులు ఈ 'మృత్యు శకటానికి' క్లీన్ చిట్ ఇచ్చి వదిలేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అధికారులు అప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే, ఈరోజు నక్కపల్లి వద్ద రక్తపాతం జరిగి ఉండేది కాదు. ఇప్పటికైనా రవాణా శాఖ మేల్కొని శ్యామొలి సంస్థకు చెందిన అక్రమ బస్సులపై ఉక్కుపాదం మోపకపోతే, రేపు జరగబోయే ఘోర అనర్థాలకు ఆ శాఖాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**మెళియాపుట్టి, ఏప్రిల్ 19 (వార్త):** పెద్ద పద్మాపురం గ్రామంలో కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించి మొదటి వార్షికోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, విశ్రాంత న్యాయమూర్తి ఎన్ని ఢిల్లీశ్వరరావుతోపాటు కుటుంబీకులు, భక్తులు, గ్రామస్తుల సమక్షంలో వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శ్రీకూర్మం దేవాలయ అర్చకులు సమక్షంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు రాజన్ ద్వారా ఆధ్వర్యంలో జరిగాయి. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో కోలాట వేడుకల నడుమ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుటుంబీకులతో పాటు భక్తులు, మహిళలు, గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజానీకం తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.






## శక్తి యాప్ అవగాహన

**నరసన్నపేట, ఏప్రిల్ 19 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాల వసతి గృహంలో ఆదివారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి టీం-4 ఇన్‌చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ చట్టాలు, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచితుల వల్ల కలిగే నష్టాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి నరసన్నపేట ఎస్సై గణేశ్ వివరించారు. అలాగే శక్తి యాప్ వినియోగం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు శ్రీనివాసరావు, చామంతి, కళాశాల ప్రిన్సిపల్ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ధాన్యం ఆరబోతతో ప్రమాదాలు



**సారవకోట, ఏప్రిల్ 19(వార్త):** సారవకోట మండలం వడ్డినవలస సమీపంలో రోడ్డుకి ఇరువైపులా ధాన్యం ఆరబెట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ పంటగా పండించిన ధాన్యాన్ని ఆదివారం జాతీయ రహదారి 326ఏపై ఆరబెట్టడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. నరసన్నపేట నుంచి పాతపట్నం, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే వాహనదారులు ఈ కారణంగా అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు తెలిపారు. వడ్డినవలస మాత్రమే కాకుండా సారవకోట గ్రామంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**నరసన్నపేట, ఏప్రిల్ 19(వార్త):** వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశముండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ సిబ్బంది సూచించారు. ఆదివారం నరసన్నపేట ఏరియా ఆసుపత్రిలో స్థానిక వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ, వేసవిలో అగ్ని ప్రమాదాల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా వినియోగించడం వంటి సూచనలు అందించారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదాల నియంత్రణకు అవగాహన పెంచాలి



**నరసన్నపేట, ఏప్రిల్ 19 (వార్త):** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పోలీసులు కృషి చేయాలని డి.ఎస్.పి లక్ష్మణరావు తెలిపారు. ఆదివారం నరసన్నపేట సీఐ కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సారవకోట ప్రాంతాల ఎస్ఐలతో పాటు సీఐ శ్రీనివాసరావుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ మరింత చురుకుగా పనిచేయాలని ఆయన ఆదేశించారు.

## లింగాలవలస వాసికి సినీ రంగంలో గుర్తింపు



**జలుమూరు, ఏప్రిల్ 19(వార్త):** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం లింగాలవలస గ్రామానికి చెందిన సినీ నటుడు పులి పండ జయ శివ సూర్యకు ప్రతిష్టాత్మక దాసరి ఫిలిం సిటీ అవార్డు లభించనుంది. మే నెల 1వ తేదీన హైదరాబాద్‌లో ఈ అవార్డును అందుకోనున్నట్లు ఆయన తండ్రి రమణమూర్తి తెలిపారు. "100 డేస్ లవ్ స్టోరీ" సినిమాలో హీరోగా నటించిన జయ శివ సూర్య సినీ రంగంలో తన ప్రతిభను చాటుకుంటున్నారు. కుటుంబంలోనే సినీ వారసత్వం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఆయన తాతయ్య దివంగతా త్రినాధరావు గతంలో "చల్ మోహనరంగా", "రాధా మై డార్లింగ్", "చదరంగం" వంటి సినిమాలకు నిర్మాతగా పనిచేశారు. ఈ నేపథ్యంలో తాత వారసత్వాన్ని కొనసాగిస్తూ జయ శివ సూర్య సినీ రంగంలో ముందుకు రావడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న

### ❋ మందస, హరిపురంలలో ఘనంగా లచ్చన్న వర్ధంతి



**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందస మండలంలోని బాలిగాం-హరిపురం జంక్షన్, మందసటౌన్‌లో సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి ఘనంగా జరిగింది. లచ్చన్న విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ సౌభాగ్యం కోసం ఊపిరి ఆగిపోయినా ఉపేక్షించని ఉద్యమకారులు శ్వాస ఆగిపోయినా స్వాభిమానం వీడని స్వాతంత్ర్య సమర వీరులు, రైతు బాంధవులు రైతుల కోసం ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు పాదయాత్ర చేసిన



ఏకైక నాయకుడు లచ్చన్న అని కొనియాడారు. ఎందరో మహానుభావులు, ఎన్నో త్యాగాలకు వెన్ను చూపని విప్లవ యోధులు ఎన్నెన్నో పోరాటాలకు ఎద శౌర్యమే ఆయుధంగా ముందుకు సాగారన్నారు. విజయం కోసం పయనంలో వినూత్న ఒరవడికై విశృంఖల విజృంభణ చేసిన వజ్ర సదృశ స్వభావులు.. ప్రాణార్పణ లో స్వార్ధ ప్రయోజనాలను స్వాగతించని స్వాతిముత్యాలన్నారు. ధీన జనోద్ధరణే లక్ష్యం, ధ్యేయంగా తమ దీక్షా దక్షతలకు మోక్షం కల్పించే ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా సేవలో నిజాయితీ నావలో అజరామరమైన కీర్తిని ఆర్జించి, ఆంగ్లేయుల ఆగడాలపై అకుంఠిత ధైర్య సాహసాలతో పోరు ప్రదర్శించిన ధీశాలి స్వర్గీయ గౌతు లచ్చన్న అన్నారు. తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కార్యదర్శి సాలిన మాధవరావు, దాసరి తాతారావు, కొర్ల కన్నారావు, తమరియా భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, బైరిశెట్టి గున్నయ్య, నవీన్ కుమార్ యాదవ్, సాలిన జానకిరావు, మామిడి తాతారావు, అడ్డి ఈశ్వరరావు, దుంకురు తిరుపతి, రాజాన మహేష్, బేసి ఈశ్వరరావు, దేబాసిస్ పండా, గువ్వాడ లక్ష్మీనారాయణ, కోనారి తులసీ, దేవరశెట్టి మార్కండేయులు, మండల లచయ్య, సవర చంద్రశేఖర్, గొర్లె హరీష్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని లచ్చన్న, రామన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా మందస మండలంలోని అంబుగాంలో గల గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులు అర్పించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతులచ్చన్న

**పలాస, ఏప్రిల్ 19 (వార్త):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చనని శ్రీ శాయన రాష్ట్ర కార్యవర్గ మెంబర్ బుర్ల కృష్ణంరాజు అన్నారు. పలాస మండలం కిష్టిపురం గ్రామంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. బడుగు-బలహీన వర్గాల పోరాట నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడుగా గుర్తింపు పొందారని, వల్లభాయ్ పటేల్ తర్వాత దేశంలో "సర్దార్" అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో గౌతు లచ్చన్న చేసిన సేవలు గుర్తించుకోవాలని చెప్పారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే గౌతు లచ్చనని, నిస్వార్ధ రాజకీయాలకు నిలువెత్తు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఎన్నో ప్రాంతాల అభివృద్ధి చేసి ఆయనకు ఆయనకు ఆయనే సాటిని, ఆయన చూపి మార్గంలో మనమందరం నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వాడ సంతోష్ కుమార్ నాయుడు, బూర్ల ఢిల్లీ, తులసి, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళి

**నరసన్నపేట, ఏప్రిల్ 19 (వార్త):** నరసన్నపేట మండలంలోని ఒక ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని శ్రీశయన సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రైతులు, దళితులు, మహిళల అభివృద్ధికి ఆయన అందించిన నిస్వార్ధ సేవలను శ్రీశయన ప్రతినిధులు చంద్రమోహన్ దేవ్, బాలరాజు, మధు గుర్తుచేశారు. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో మంత్రి, ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాజపురంలో సర్దార్ వర్ధంతి



**కవిటి ఏప్రిల్ 19 (వార్త):** రాజపురం గ్రామంలో శ్రీ శయన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల నేత సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశయన సంఘ పెద్దలు మరిడి చంద్రయ్య మరిడి చిన్నప్పన్న పర్రి నూకరాజు బత్తిన హేమాచలం లోట్టి సోమేశ్ ఆణింగి జగ్గారావు ఆణింగి భాస్కరరావు తదితరులతో పాటు సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవాడ మోహనరావు దుద్ది వీర్రాజు బల్ల జానకి రావు దూగాన లోకనాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చన్న గూర్చి అనేక విషయాలను మాట్లాడారు. లచ్చన్న పోరాటయోధుడని బడుగు బలహీన వర్గాల తరపున పోరాడిన యోధుడని అన్నారు. ఈ ప్రాంతంలో గీత కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడిన మహా నాయకుడని అన్నారు. రైతు పోరాటం ఉప్పు సత్యాగ్రహం ఇలా ఎన్నో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాలతో విమేకమైన లచ్చన్న ప్రజల జీవితాల్లో చిరస్మరణీయుడని అన్నారు. ఆయన ఆశయాలు లక్ష్యాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు!

### ❋ సర్దార్ విగ్రహం వద్దకు శివాజీ దంపతులు

**సోంపేట ఏప్రిల్ 19 (వార్త):** సోంపేటలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలు రెండే రెండు చోట్ల ఉన్నాయన సంగతి అందరికీ విదితమే. ఒకటి లచ్చన్న ఘాట్లో ఏర్పాటు చేయగా రెండవది మెయిన్ రోడ్డు పక్కన ప్రభుత్వాసుపత్రి ఎదురుగా పిరియా సాయిరాజ్ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండగా ఏర్పాటయింది. సాయిరాజ్ ప్రతిష్టించిన లచ్చన్న విగ్రహం వద్దకు మొట్టమొదటిసారిగా లచ్చన్న తనయుడు గౌతు శ్యామసుందర శివాజీ సతీసమేతంగా వచ్చి తండ్రి వర్ధంతి సందర్భంగా మొట్టమొదటిసారిగా హాజరు కావడం విశేషం. అప్పట్లో సాయి రాజుకు శివాజీకి మధ్య ఏర్పడిన విభేదాల నేపథ్యంలో ఇంతవరకు ఆ విగ్రహం వద్దకు శివాజీ ఎన్నడు హాజరు కాలేదు. జయంతి వర్ధంతి సందర్భాల్లో లచ్చన్న ఘాటు వద్ద ఉన్న విగ్రహం వద్దకు హాజరై నివాళు లర్పించేవారు. ఆదివారం మాత్రం ప్రభుత్వాసుపత్రి వద్దకు హాజరై లచ్చన్న విగ్రహం వద్ద శివాజీ దంపతులు నివాళు లర్పించడం పట్ల సర్వత్రా చర్చనీయాంశం అయింది. చిన్నపాటి విగ్రహాన్ని దిమ్మపై కూర్చుండబెట్టి మొక్కుబడిగా చేసిన ఏర్పాట్లు మొదటి నుంచి శివాజీ అసంతృప్తిగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ విగ్రహానికి సరైన షెల్టర్ వేసి నీడ కల్పించి మంచి ఫ్లోరింగ్‌తో అందంగా తీర్చిదిద్దిన పట్టణ శ్రీశయన సంఘం అధ్యక్షుడు రేల్ల నారాయణరావు కోరిక మేరకు శివాజీ దంపతులు హాజరయ్యారు. దీని పట్ల పట్టణ టిడిపి క్యాడర్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నారాయణరావును గౌడ్ శివాజీ అభినందించారు.



## ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సన్మానం

**పలాస, ఏప్రిల్ 19 (వార్త):** 2021 పలాస మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు సేవలను గుర్తిస్తూ ఆదివారం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై గత ఐదు సంవత్సరాలుగా పదవీ బాధ్యతలు నిర్వహించి, పదవీకాలం ముగిసిన అనంతరం విరమణ చేసిన ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వజ్జ బాబురావు, గురుటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, సప్ప అమ్మోజి, డిక్కాల ఆనంద్, డొక్కరి తులసి శంకర్, జోగా త్రివేణి మల్లేశ్వరరావు, తంగుడు ఆశా రాణి, జ్యోతి నాయికో, గాడి కూర్మారావు, కరగాన విజయలక్ష్మి, కుత్తుం రూపవతి, గోరకల వసంత స్వామిలకు మెమెంటోలు అందజేసి, దుస్సాలువాలతో కప్పి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ 2021 మున్సిపల్ ఎన్నికలు పలాస రాజకీయ చరిత్రలో గుర్తుండిపోయే పోరాటంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో ఎన్నో ప్రతికూల పరిస్థితులు, వాయిదాలు, ఒత్తిళ్లు, రాజకీయ ఇబ్బందులు ఎదురైనా పార్టీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు ధైర్యంగా నిలబడి పోరాడారని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు ముందుకు వచ్చి గెలుపొందడం ఎంతో సంతోషకరమని, స్థానిక సంస్థల్లో మహిళల పాత్ర మరింత బలపడాలని ఆకాంక్షించారు. గత ఐదు సంవత్సరాల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్లు, సర్పంచుల సేవలు అభినందనీయమని చెప్పారు. ఇది కేవలం సన్మానం మాత్రమే కాదని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకత్వానికి, ప్రజల కోసం అంకితభావంతో సేవలందించిన వారందరికీ కృతజ్ఞతాభివందనం అని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాటస్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకపోవడం దురదృష్టకరం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 (వార్త):** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకపోవడం దేశంలోని కోట్లాది మహిళలకు తీవ్ర నిరాశ కలిగించిన విషయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి కాళ్ల జైదేవ్ అన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఈ కీలక బిల్లుకు అడ్డంకులు రావడం బాధాకరమన్నారు. మహిళల సాధికారత, సమాన హక్కులు, రాజకీయ అవకాశాల కోసం ఈ బిల్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు.మహిళా సాధికారతను కాంగ్రెస్ కూటమి అడ్డుకుందని, కోట్లాది మంది మహిళలు విపక్ష ఇండియా కూటమిని క్షమించరని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారికి స్త్రీలు బుద్ధి చెబుతారని కాళ్ల జైదేవ్ హెచ్చరించారు.దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి చట్టసభల్లో మరింత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు రావాల్సిన హక్కులను ఆలస్యం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. మహిళల గౌరవం, హక్కులు, సాధికారత కోసం అన్ని రాజకీయ పార్టీలు భేదాభిప్రాయాలు పక్కనపెట్టి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొంది దేశంలోని మహిళలకు న్యాయం జరిగే రోజు త్వరలో రావాలన్నారు.

# ఎన్నికల్లో విజయానికి వ్యూహాలు అవసరం

### * గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం * తెలుగుదేశం పార్టీ పలాస సమన్వయకర్త వెంకన్నచౌదరి



**మందస, ఏప్రిల్ 19(వార్త):** ఎన్నికల్లో విజయానికి వ్యూహాలు ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ పలాస సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి అన్నారు. మందస మండలంలోని బెల్లుపట్టియ, హెున్నాలి, సిద్దిగాం, జిల్లుండ, సొండిపూడి, మూలిపాడు, కొత్తపల్లి బిన్నల మదనాపురం గ్రామ పంచాయతీలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతీ గ్రామాభివృద్ధి కొరకై పల్లెలబాట పట్టడం జరిగిందన్నారు. రానున్న పంచాయితీ ఎన్నికలకు ఐకమత్యంగా పనిచేస్తూ ఎన్నికలకు సమాయత్తం కావాలని, ప్రతీ కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ విధివిధానాలు ప్రజలకు చేరవేయాలని పిలునిచ్చారు. ముఖ్యంగా స్థానిక ఎన్నికల, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు మంచి సేవ దృక్పథం చేయగల నాయకులను ముందుకు తేవాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, విజయమే లక్ష్యంగా పర్యటించి, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చ జరిపారు. ఆయా పంచాయతీ గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చర్చించారు. ప్రతీ పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం, కనీస అభివృద్ధి పనులు చెయ్యకుండా, స్థానిక ఎన్నికలలో మీ వద్దకు వచ్చి మేము మిమ్మల్ని ఓట్లు అడగబోమని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ కార్యాలయం వద్ద మీ పంచాయతీ, గ్రామ సమస్యలకై వచ్చినప్పుడు, కార్యాలయం వద్ద వచ్చిన జనాలు వల్ల, మీతో సరిగ్గా సమయం కేటాయించక, కొందరు గ్రామస్తులు కార్యాలయం దూరంగా ఉండడం వలన సమస్యలు ఉన్న తెలపడానికి రాలేకపోతున్నారన్నారు. వాటిని తెలుసుకొని, నేరుగా మీ వద్ద, మీ సమస్యలను తెలుసుకోవడానికి మీ పంచాయతీ గ్రామాల మధ్య వచ్చానని తెలిపారు. పంచాయతీలలో ఉన్న సమస్యలపై ఆయా పంచాయతీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కార్యకర్తలతో అడిగి తెలుసుకొని సమస్యలపై భరోసా కల్పిస్తూ, పంచాయతీ ఆయా పరిధిలో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. కొన్ని ఫిర్యాదులకు, సంబంధిత ఆయా అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కారం చూపారు. ఈ పర్యటనలో భాగంగా వెంకన్నచౌదరి ప్రతీ పల్లె గ్రామాలు చాలా అపూర్వంగా స్వాగతం పలుకుతూ, ఆత్మీయతను చూపించారు. కార్యక్రమంలో మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, కార్యదర్శి సాలిన మాధవరావు, కొర్ల కన్నారావు, చంద్రశేఖర్ ముంజేటి, లబ్బ రుద్రయ్య, భాస్కరరావు తమరియా, బమ్మిడి కర్రయ్య, దుంకురు తిరుపతి, అడ్డి ఈశ్వరరావు, బేసి ఈశ్వరరావు, బావన ఢిల్లేశ్వరరావు, కొనారి తులసీ, నవీన్ కుమార్ యాదవ్, దేబాసిస్ పండా, మెట్ట మహేష్, అడ్డి దండాసి, రమ్య బెహరా, రాజాన మహేశ్, ఔగాన ఈశ్వరరావు, హరీష్ గొర్లె, విక్రమ్ అగ్గున, మామిడి తాతారావు, బతకల వెంకటరావు, కుప్పిలి వెంకటరావు, పులారి సిద్దు, మండల లచ్చయ్య, తారకేశ్వర రావు బత్తిని, ఆయా పంచాయతీల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పలాస, ఏప్రిల్ 19 (వార్త): ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా స్థాయిలో మేధా సన్మానం కార్యక్రమం పలాస ఎంపీపీ ఎస్ స్కూల్లో నిర్వహించారు. పలాస మండల కొత్త కమిటీ చక్రపాణి ప్రధాన ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా దుర్గాప్రసాద్ మహంతి, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు పాత్ర, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రావు, కార్యదర్శులు నీలకంత పాత్ర, చంద్రశేఖర్ బెహరా, సహకారదర్శులుగా చాందిని బెహరా, మేనకేతన్య పాత్ర, లక్ష్మీ రావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలాస మండలం విద్యాశాఖ అధికారులు1 సిహెచ్ శ్రీనివాస రావు, 2 సిహెచ్ సత్యంని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర పాత్ర ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో సెంట్రల్ బాడీ నుండి నల్ల గోవిందరాజు వచ్చి ఎగ్జామినేషన్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి హర్షవర్ధన్ కుమ్మరి ఎంపీపీ ఎస్ సున్నాడ, ద్వితీయ బహుమతి బ్రైట్ లైన్ గోమాంగ్ ఎంపీపీ ఎస్ కాశిబుగ్గ, తృతీయ బహుమతి సుచిత్ర మిశ్రో ఎంపి పి ఎస్ మరదరాజపురం, కన్సోలేషన్ బహుమతి జాస్మిన్ కర్జి ఎంపిపిఎస్ కాశిబుగ్గలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెంటికోట ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలాస ఉపాధ్యాయులు, పలాస మండలంలో ఉన్న ఒరియా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

### * విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు




**జి.సిగడాం, ఏప్రిల్ 19 (వార్త):** ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం పెంట గ్రామంలో ప్రజలతో మమేకమైన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యే చొరవ చూపుతానని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. జి.సిగడాం మండలంలో ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో ఆలోచించ గల విజన్ ఉన్న నాయకులు, సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. గ్రామాల్లో బీటీ, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, తాగునీరు అందించి అభివృద్ధి చెందిన గ్రామాలుగా తీర్చి దిద్దిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కుమరాపు రవి కుమార్, గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు మీసాల విజయమ్మ, మండల పీఏసీఎస్ అధ్యక్షులు బెవర జగన్నాథరావు, నక్క మురళీ, డైరెక్టర్ పడాల అప్పన్న మాస్టారు, నాయకులు మక్క నారాయణరావు, చిన్ననారాయణ రావు, మీసాల రమణ, డోల పార్వతీ, మక్క సూరిబాబు, కామోజుల సీతారాం, కుదిరెళ్ల బుజ్జి, పొగిరి నారాయణరావు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**శ్రీకాకుళం, ఏప్రిల్19(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. రెవెన్యూ క్లినిక్ లో (రెవెన్యూ సమస్యలపై) అర్జీలు స్వీకరించబడతాయన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకం

### * ఎమ్మెల్యే కూన రవికుమార్




**ఆమదాలవలస, ఏప్రిల్19(వార్త):** ఆల్ ఇండియా ఆర్ఎంఎస్ అండ్ ఎంఎంఎస్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రూప్–సి ఆధ్వర్యంలో 41వ ద్వైవార్షిక డివిజనల్ కాన్ఫరెన్స్ ఆమదాలవలసలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొని మాట్లాడారు. పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఆర్ఎంఎస్, ఎంఎంఎస్ సిబ్బంది దేశ కమ్యూనికేషన్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలు ఉద్యోగుల సమస్యలను చర్చించేందుకు, పరిష్కార మార్గాలను కనుగొనేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సేవా నియమావళి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**పలాస, ఏప్రిల్ 19 (వార్త):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని బొడ్డపాడు యువజన సంఘం మాజీ అధ్యక్షులు కిక్కిరి ఢిల్లీరావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తపల్లి దాలయ్య మాష్టర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని వారికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అజ్ఞానం అనే చీకటిలో ఉన్న విద్యార్థికి విజ్ఞానం అనే వెలుగును ఇస్తాడన్నారు. మాస్టర్ శేష జీవితం సంపూర్ణంగా వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించండి

**మందస, ఏప్రిల్ 18(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు మార్పు జగన్మోహనరావు కోరారు. మందస మండలంలోని అంబుగాం పంచాయతీలో గల లింబుగాం గ్రామంలో ఆదివారం ప్రత్యేక ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకై రూ.కోట్లు వ్యయం చేస్తోందన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు విద్య కన్నా ప్రభుత్వ విద్య ఎంతో మంచిదన్నారు. నిపుణులైన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో పత్రి రామారావు, పత్రి పాపారావు, లోకేష్ తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. బడిలో చేర్పించినందుకు హెచ్ఎం జగన్మోహనరావు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పిన్నిటి కొండలరావు, గున్న రాజు, దున్న మన్మధరావు, పూజారి తాతారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు తాతరావుకు సన్మానం



**మందస, ఏప్రిల్ 19(వార్త):** సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి తాతారావుకు సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ప్రతినిధులు సన్మానించారు. మందస మండలంలోని లొహరిబంద పంచాయతీ గొల్లలపాలేం గ్రామానికి చెందిన దాసరి తాతారావుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రాచీన జానపద కళారూపాలకు సహకారం అందిస్తున్నందుకుగాను జానపద గాయకుడిగా గుర్తిస్తూ ప్రతిభా పురస్కారం అందించింది. ఈ సందర్భంగా సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక తరుపున అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీత తాతారావు మాట్లాడుతూ ఈ కళా వేదిక అభివృద్ధి కి, వర్ధమాన కళాకారులకు నావంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మామిడి కృష్ణారావు, ప్రచార కార్యదర్శి పుక్కాళ్ల రాజేంద్ర, దున్న రామారావు, రాపాక ధనరాజు, బత్తిన రామారావు, దున్న చంద్రశేఖర్, సివంగి వాసు, రాపాక భాస్కరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాక్ డ్రిల్



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 19(వార్త):** ఫైర్ సర్వీస్ వీక్ కార్యక్రమంలో భాగంగా 6వ రోజు ఆదివారం కోటబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంతో పాటు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. అగ్ని మాపక యంత్రాలను ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్‌గా చూపించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రజలకు స్టిక్కర్లు అతికించి, పాంప్లెట్లు పంపిణీ చేస్తూ అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కోటబొమ్మాళి ఫైర్ స్టేషన్ సిబ్బంది నిర్వహించారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 19(వార్త):** ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రెడ్ క్రాస్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కనుగుల శ్రీనివాసరావు, పి.వైకుంఠరావు, బి. చిన్మయరావు పోటీలు నిర్వహిస్తున్న కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 22న జరగనున్న ప్రపంచ ధరిత్రి దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కే. సత్యనారాయణ, జి. రమణ, బి. సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో సేవలు ప్రారంభం

**నరసన్నపేట, ఏప్రిల్ 19(వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో నిరుపేదలకు మధ్యాహ్నం పూట రూ.5కే భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్యాంటీన్‌ను ఈ నెల 15వ తేదీన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఇప్పటికే భోజన సేవలు అందిస్తున్న ఈ క్యాంటీన్‌లో సోమవారం ఉదయం టిఫిన్ సేవలను కూడా రూ.5కే అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సౌకర్యాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పోక్సో కేసు నిందితుడు ఆత్మహత్య

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 (వార్త) :** అరకబద్ర గ్రామానికి చెందిన వలన కూలి లబో బెహరా(24) ఒడిస్సా బరంపురం సమీపం లో గల తన బంధువుల ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి మన్ను బెహరా, గ్రామస్తులు తెలిపారు. ఈనెల 13న రూరల్ పోలీస్ స్టేషన్లో మైనర్ బాలికను గర్భవతి చేసినట్లు ఫిర్యాదు చేయటంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. దీంతో లబో బెహరా ఒడిస్సాలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లిపోయాడు, పోక్సో కేసు పెట్టారని తెలుసుకుని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబీకులు తెలిపారు.

## స్కూటీని ఢీకొట్టిన లారీ

**రణస్థలం/మెళియాపుట్టి, ఏప్రిల్ 19 (వార్త):** స్కూటీని లారీ ఢీకొన్న ఘటనలో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం జేఆర్‌పురం జాతీయ రహదారిపై జరిగింది. మెళియాపుట్టి మండలం శేఖరాపురం గ్రామానికి చెందిన పి.ప్రేమ్‌కుమార్(15) శ్రీకాకుళం డిఫెన్స్ పరీక్ష రాయడానికి వచ్చారు. పరీక్ష రాసిన అనంతరం తన తండ్రి దీనబంధుతో కలిసి ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో జేఆర్‌పురం వద్ద జాతీయ రహదారిపై లారీ.. వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రేమ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శేఖరాపురం గ్రామంలో విషాదం నెలకొంది.



## రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 (వార్త):** శ్రీకాకుళం పట్టణ అభివృద్ధికి కీలకంగా నిలిచే బలగ నుంచి డే అండ్ నైట్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా పాత రహదారిని విస్తరించడంతో పాటు పాదచారులకు సురక్షితంగా నడిచేలా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామన్నారు. అదనంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సూచికలు, లైటింగ్ సదుపాయాలు కూడా కల్పిస్తామని, రోడ్డు విస్తరణతో పాటు ప్రాంతంలో దీర్ఘకాలంగా ఉన్న మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త కాలువల నిర్మాణ పనులను చేపడతామన్నారు. పట్టణాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్థానికులు కూడా ఈ అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, ప్రధాన విజయరామ్, రెడ్డి శంకర్, చిట్టి నాగభూషణం, అందవరపు సంతోష్, కొర్ను ప్రతాప్, దేవెళ్ల విశ్వనాథ్, మూకాళ్ళ సింహాద్రి నాయుడు, చిట్టి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికుడు సిమ్మ సూర్యనారాయణకు నివాళి



**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 (వార్త):** ఒప్పంగి గ్రామానికి చెందిన సైనికుడు సిమ్మ సూర్యనారాయణ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదివారం ఆయన నివాసానికి చేరుకున్నారు. సూర్యనారాయణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన సూర్యనారాయణ త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సూర్యనారాయణకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## కలెక్టర్‌ను అబ్బురపరిచిన అష్టావధాని



**కంచిలి ఏప్రిల్ 19 (వార్త):** కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన ప్రముఖ గణిత అష్టావధాని మడ్డు తిరుపతిరావు మాస్టారు ఆ గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను అబ్బురపరిచారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ను ఒక ఉపాధ్యాయుడు అబ్బురపరచడం అంటే అందులో ఎంతో ఆసక్తికరమైన విషయం ఇమిడి ఉంటుంది. అదేమిటంటే తన గణిత విన్యాసాలతో ప్రతి ఏటా ఒక్క పేజీలోనే క్యాలెండర్ రూపొందిస్తూ అందరిని ఆకర్షిస్తున్న తిరుపతిరావు మాస్టారు 2026 సంవత్సరపు క్యాలెండర్ లో ఒకే పేజీలో రెండు విధాలుగా రూపొందించారు. బూరగాం గ్రామానికి రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన కలెక్టర్ ను కలిసి తాను రూపొందించిన క్యాలెండర్ను చూపించి దాని గూర్చి వివరించారు. ఆనందపరతులైన కలెక్టర్ చిరునవ్వుతో సదరు క్యాలెండర్ పేజీని తన ఫైల్‌లో పెట్టుకున్నారు. తిరుపతి గారు ఎక్సలెంట్ అంటూ మాస్టారుకు కితాబు ఇచ్చారు.

## జన గణన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలి



**పలాస, ఏప్రిల్ 19 (వార్త):** 2026-27 జన గణన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని మెప్మా పీడీ శైలజ పేర్కొన్నారు. ఆదివారం మెప్మా ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు జనాభా లెక్కల స్వీయ గణన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెప్మా పిడి బి శైలజ పిలుపు మేరకు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘము పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 2026-27 జన గణన కార్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బంది జూనాం సిఎల్ఆర్పిఎస్లు, ఆర్ పిలు ద్వారా అన్ని వార్డులలో స్వీయ గణన పైన ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘ సభ్యులతో సెల్ఫ్ ఎన్యూమరేషన్ నేటి సుమారు 1500 మంది సభ్యులకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆర్పీలు, సిఎంఎం మోహన్, విజయ్ సిఎల్ఆర్పిలు తులసి, కవిత, సంధ్య, పద్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆదిత్యాలయానికి పోటెత్తిన భక్తులు

**అరసవల్లి, ఏప్రిల్19(వార్త):** అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ ఒక్కరోజ్షుపే స్వామి వారికి టికెట్లు రూపేనా రూ.2,80,100, పూజలు, విరాళాల రూపంలో రూ.62,787, ప్రసాదాల రూపంలో రూ.2,22,095, దర్శనం, సూర్యనమస్కారములు, వివిధ సేవలు మరియు ప్రసాదాల బుకింగ్‌ను మరింత సులభతరం చేస్తూ ఆన్‌లైన్ రిజర్వేషన్ ద్వారా మొత్తం రూపంలో రూ.46,300 ఆదాయం వచ్చిందని ఈవో ప్రసాద్ తెలిపారు.

# పూర్వీకుల కట్టడం అపూర్వం

* రాజపురం గ్రామంలో ఆకట్టుకుంటుంటున్న కర్ర మండపం
* 80 ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని వైనం



**కవిటి, ఏప్రిల్ 19 (వార్త):** కవిటి మండలం రాజపురం గ్రామంలో శ్రీ శయన సామాజిక వర్గ పూర్వీకులు నిర్మించిన కర్ర మండపం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఎంతో ఆకర్షణీయంగా అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. అటువంటి అపూర్వమైన నిర్మాణాన్ని ప్రస్తుతం అదే సామాజిక వర్గీయులు రంగులు వేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పూర్వీకుల వైభవాన్ని ఇప్పటి తరానికి చాటి చెబుతున్నారు. ఈ నిర్మాణం చూసిన ప్రతి ఒక్కరూ ఎంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా కర్రతో తయారుచేసిన మండపం పై కప్పు భాగం అందమైన డిజైన్లతో అపురూపమైన పనితనంతో ఇప్పటి తరానికి కూడా ఎంతో వైవిధ్యంగా అన్ని వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అప్పటి పూర్వీకులు బర్మా దేశానికి వలస వెళ్లి కొన్నాళ్లు అక్కడ పనిచేసే తిరిగి స్వగ్రామానికి వచ్చి గ్రామ అభ్యుదయానికి చిహ్నంగా అందరూ వచ్చి సేదతీరేందుకు వీలుగా ఓ మండపాన్ని 1941లో నిర్మాణం చేపట్టారు. పైకప్పును అప్పట్లో పెంకుతో నిర్మాణం చేశారు. దిగువ భాగం మాత్రం కలపతో ఎంతో ఆకర్షణీయమైన డిజైన్లతో 80 ఏళ్ల క్రితం రూపొందించడం నిజంగా నాటి కర్ర పని కార్మికుల గొప్పతనాన్ని చాటి చెబుతోంది. అటువంటి నిర్మాణాన్ని ఏమాత్రం చెక్కుచెదరకుండా రాజపురం గ్రామానికి చెందిన శ్రీ శయన సంఘ వారసులు చక్కగా రంగులు వేస్తూ మరమ్మతులు చేపడుతూ ఆనాటి పూర్వీకుల ఔన్నత్యాన్ని కాపాడుతుండటం చాలా గొప్ప విషయం. ఈ మండపాన్ని చూసిన ప్రతి ఒక్కరూ శ్రీసైన పూర్వీకుల గొప్పతనాన్ని కీర్తిస్తూ ఎంతగానో అభినందిస్తున్నారు. ప్రస్తుతం అదే మండపంలో రాజపురం గ్రామస్తులు మధ్యాహ్నం వేళ సాయంత్రం వేళ పనులు ముగించుకుని వస్తూ విశ్రాంతి పొందుతున్నారు. ఈ నిర్మాణం ఎందరికో ఆదర్శమని పలువురు పేర్కొంటున్నారు.



# విస్తృతంగా వాహనాల తనిఖీలు

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 19 (వార్త):** రహదారి భద్రతపై అవగాహన, రోడ్డు ప్రమాదాలను నివారించడం, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా జిల్లా పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. అదేవిధంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, అతివేగం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. సరైన వాహన పత్రాలు లేని వారికి జరిమానాలు విధిస్తున్నారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టే దిశగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.















## ఎమ్మెల్యే గౌతు శిరీషకి సన్మానం

**పలాస, ఏప్రిల్ 19 (వార్త):** పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం శ్రేణులు ఎమ్మెల్యే గౌతు శిరీషకి ఆదివారం టిడిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఈ సన్మానం చేసినట్టు నేతలు తెలిపారు. గౌతు శిరీష పలాస నియోజకవర్గంలో టీడీపిని గట్టిగా నిలబెట్టిన నాయకురాలన్నారు. రాష్ట్ర స్థాయిలో టీడీపిని మరింత బలోపేతం చేసేలా ఆమె నాయకత్వం మార్గదర్శకంగా ఉంటుందని కొనియాడారు. గౌతు శిరీష స్పందిస్తూ కార్యకర్తల ఆదరణతో ఈ పదవి వచ్చిందని, పలాస నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం చేసేందుకు, టీడీపి బలోపేతం కోసం మరింత కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా విభాగ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార జలాల సాధనకు కలసిరండి




**మందస, ఏప్రిల్ 19(వార్త):** వంశధార జలాలు సాధనకు ప్రజలు కలసి రావాలని వంశధార సాగుజలాల సాధన కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మందస మండలంలోని అంబుగాం, తాళ్ల భద్ర గ్రామాల్లో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులంతా సమన్వయంతో పోరాడడానికి సిద్ధం కావాలన్నారు. వంశధార కాలువను ప్రభుత్వం పొడిగించాలని, ప్రతీ చేనుకు నీరందించాలన్నారు. అందరి సహకారంతోనే జలాలు సాధించుకోగలుగుతామన్నారు. సమావేశాలలో బైక్ ర్యాలీ, సదస్సు జరపడానికి రైతులతో చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మధరావు, నల్ల హడ్డి, కొర్ల హేమారావుచౌదరి, ధర్మార్పు వెంకట్రావు, దుంపల వైకుంఠరావు, వి.వి.వరప్రసాదరావు, కొవ్వూరు దశరధి తదితరులు పాల్గొన్నారు.

## సోంపేట ప్రత్యేక అధికారికి వైసీపీ సత్కారం



**సోంపేట ఏప్రిల్ 19 (వార్త):** సోంపేట మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన తహసీల్దారు బి అప్పల స్వామికి పట్టణ వైసీపీ నేతలు సత్కరించారు. ప్రత్యేక అధికారికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. సమర్ధవంతమైన సేవలతో సోంపేట మేజర్ పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలని కోరారు. ప్రజల సమస్యలకు చక్కనైన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జక్కం రమేష్, పొడుగు కామేష్, బొమ్మిడి ధర్మరాజు, తెల్లి వైకుంఠ రావు, మామిడిపల్లి ధర్మారావు, పొందూరు బాలరాజు, పిట్ట సంతోష్, రేళ్ళ వెంకటరావు, రెల్ల గోపాల్ పాల్గొన్నారు.

## ఇలిసిపురం దుర్గమ్మ పండగ ప్రారంభం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 (వార్త):** శ్రీకాకుళం నగరంలో ఇలిసిపురం గ్రామంలో కొలువై ఉన్న భద్రమహంకాళీ అమ్మవారు పండగలో భాగంగా దుర్గమ్మ తల్లి ప్రత్యేక పూజలతో ప్రారంభ పండగను నిర్వహించారు. 11 ఏళ్ల తరువాత జరిగే ఈ పండగలో భాగంగా మొదట చల్ల పిడతల పండగ, రెండోది మరిడమ్మ పండగ, మూడో పండగ దుర్గమ్మ తల్లి పండగ భద్రమ్మ గుడి ప్రాంగణం నుంచి ప్రారంభమై తిరువీధిగా మళ్లీ గుడి పరిసర ప్రాంతాల్లో చేరుకుంటుంది. అందులో భాగంగా ఐదు రోజులు దుర్గమ్మకు నైవేద్యంగా గ్రామ ప్రజలు ప్రతిరోజు ఒక్కొక్క ప్రసాదాన్ని ఐదు రోజులపాటు అందజేస్తారు. దుర్గమ్మ తిరువీధి వచ్చేటప్పుడు గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున పండ్లు, మురటాలు సమర్పించి దుర్గమ్మ దర్శన భాగ్యం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. గురువారం అనుపు పండగను ఘనంగా ఏర్పాటు చేశామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts college wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546